




# ఆరోగ్యజ్యోతి






సంపుటి-1, సంచిక-11, 25 ఆగస్టు 2026 ఎడిటర్ : కే నరేష్ కుమార్ పేజీలు-4 వెల రూ.5/- www.aarogyajyothi.com




- మసాలా మాయ.. ఆరోగ్యంపై విషపు ఛాయ!
- కారం పేరుతో కల్తీ.. పసుపులో రసాయనాల కలకలం
- బరువు పెంచేందుకు చౌక పదార్థాలు.. రంగు కోసం నిషేధిత రంగులు
- రుచికోసం వాడే పొడుల్లో ప్రమాదకర పదార్థాలు చేరితే.. ముప్పు తప్పదా?
- వంటింటి నుంచే మొదలయ్యే ఆరోగ్య ప్రమాదంపై అప్రమత్తత అవసరం

డెస్క్, ఆగస్టు 20 (ఆరోగ్యజ్యోతి): మన వంటింట్లో రోజూ ఉపయోగించే కారం, పసుపు, ధనియాల పొడి, మిరియాల పొడి, గరం మసాలా వంటి పదార్థాలు ఆహారానికి రుచి, వాసనను అందిస్తాయి. కానీ అదే మసాలాలు నాసిరకం పదార్థాలతో కల్తీ అయితే పరిస్థితి పూర్తిగా మారిపోతుంది. పొడి రూపంలో ఉండటం వల్ల కల్తీని కంటితో గుర్తించడం కష్టమవుతుంది. తక్కువ ధరకు ఎక్కువ పరిమాణం చూపించేందుకు చౌక పదార్థాలు కలపడం, రంగు ఆకర్షణీయంగా కనిపించేందుకు అనుమతించని రంగులు ఉపయోగించడం వంటి ఆహార కల్తీ పద్ధతులపై భారత ఆహార భద్రతా ప్రమాణాల సంస్థ ఇప్పటికే హెచ్చరించింది.

మసాలాలో ఏమేం కలుపుతారు?...

భారత ఆహార భద్రతా ప్రమాణాల సంస్థ మార్గదర్శకాల ప్రకారం పొడి మసాలాల్లో పిండి పదార్థాలు, ఊక పొడి, రంపపు పొడి, సుద్ద పొడి, ఇసుక, మట్టి, చౌకైన ఇతర పదార్థాలు కల్తీగా ఉపయోగించే అవకాశం ఉంది. మిరియాల పొడిలో బొప్పాయి గింజలు, రంపపు పొడి వంటి పదార్థాలు; ధనియాల పొడిలో నాసిరకం పదార్థాలు, రంపపు పొడి; జీలకర్రలో ఇతర గింజలు వంటి కల్తీలను ఖీూూా× ప్రస్తావించింది.కారం పొడిలో ఇటుక పొడి, ఉప్పు పొడి, టాల్క్ వంటి పదార్థాలు, కృత్రిమ రంగులు, కొన్ని సందర్భాల్లో మట్టికణాలు, ఇసుక వంటి కలుషిత పదార్థాలు కలిసే అవకాశం ఉందని ఖీూూా× పేర్కొంది. పసుపు పొడిలో సుద్ద పొడి, పసుపు రంగు కోసం ఇతర పదార్థాలు, పిండి పదార్థాలతో పాటు లెడ్ క్రోమేట్, మెటానిల్ ఎల్లో వంటి అనుమతించని పదార్థాల కల్తీని కూడా తన మార్గదర్శకాల్లో ప్రస్తావించింది.

2

## నేత్రదానం ఎవరు చేయవచ్చు..? అవగాహన కల్పించడంలో అధికారుల నిర్లక్ష్యమేనా?

- పక్షోత్సవాలు వచ్చినా ప్రచారం అంతంతే..
- స్వచ్ఛంద సంస్థలకు ప్రోత్సాహం కరవు






నేత్రదానం.. ఒకరి మరణం తర్వాత మరొకరి జీవితంలో వెలుగులు నింపే గొప్ప సామాజిక సేవ. చూపు కోల్పోయిన వారికి కార్నియా మార్పిడి ద్వారా దృష్టిని అందించే అవకాశం ఉన్నప్పటికీ, నేత్రదానంపై ప్రజల్లో ఇప్పటికీ పూర్తిస్థాయి అవగాహన కనిపించడం లేదు. ప్రతి సంవత్సరం ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 8 వరకు నేత్రదాన పక్షోత్సవాలు నిర్వహిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం, ప్రజా అవగాహన కార్యక్రమాలు మరింత పెరగాల్సిన అవసరం ఉంది.

నేత్రదానం ఎవరు చేయవచ్చు?

సాధారణంగా మరణించిన వ్యక్తి నుంచి నేత్రాలను వైద్య నిపుణులు సేకరిస్తారు. వయసు ఒక్కటే నేత్రదానానికి అడ్డంకి కాదు. అయితే నేత్రదానం సాధ్యమా కాదా అనేది వ్యక్తి ఆరోగ్య పరిస్థితి, మరణానికి సంబంధించిన కారణాలు, వైద్యపరమైన నిబంధనల ఆధారంగా సంబంధిత వైద్య నిపుణులు నిర్ణయిస్తారు.నేత్రదానం చేయాలనే ఆసక్తి ఉన్నవారు ముందుగానే తమ కుటుంబ సభ్యులకు తమ నిర్ణయాన్ని తెలియజేయడం ఎంతో ముఖ్యం. మరణం

2

## శిశువు తొడలో ఇరుక్కున్న సూది తొలగింపు

### నెలరోజుల నరకయాతనకు తెర.. ప్రభుత్వ దవాఖానలో ఘటన

మహబూబ్‌నగర్, ఆగస్టు 24: మహబూబ్‌నగర్ జిల్లా ప్రభుత్వ జనరల్ దవాఖానలో అప్పుడే పుట్టిన శిశువుకు టీకా వేసే క్రమంలో సూది తొడలో ఇరుక్కుపోయిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ విషయం గుర్తించని సిబ్బంది శిశువును ఇంటికి పంపించడంతో నెలరోజుల పాటు చిన్నారి నొప్పితో బాధపడినట్లు సమాచారం.నారాయణపేట జిల్లాకు చెందిన వెంకటరమణ భార్య అక్షిత ప్రసవం కోసం జూలై 19న మహబూబ్‌నగర్ జనరల్ దవాఖానలో చేరారు. జూలై 20న ఆమె శిశువుకు జన్మనిచ్చింది. అనంతరం వారం రోజుల పాటు చిన్నారిని దవాఖానలోని ఎన్‌ఐసీయూలో ఉంచారు. ఈ క్రమంలో శిశువుకు టీకా వేసే సమయంలో తొడలో సూది ఇరుక్కుపోయినట్లు తెలుస్తోంది. అయితే ఈ విషయాన్ని అప్పట్లో ఎవరూ గుర్తించలేదు.శిశువు తొడ భాగంలో వాపు రావడంతో తల్లిదండ్రులు వైద్యులను సంప్రదించారు. టీకా వేసిన కారణంగా వాపు వచ్చిందని, కొద్దిరోజుల తర్వాత తగ్గిపోతుందని వైద్యులు చెప్పి శిశువును డిశ్చార్జి చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

**వారం రోజులైనా తగ్గని వాపు**

వారం, పది రోజులు గడిచినా వాపు తగ్గకపోగా నొప్పితో శిశువు ఎక్కువగా ఏడవడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందారు. దీంతో శిశువును కోస్గి పట్టణంలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తీసుకెళ్లారు. అక్కడ స్కానింగ్ చేయించగా శిశువు తొడలో సూది ఉన్నట్లు వైద్యులు గుర్తించారు.ఈ నెల 22న తల్లిదండ్రులు శిశువును తిరిగి మహబూబ్‌నగర్ జిల్లా ప్రభుత్వ జనరల్ దవాఖానకు తీసుకువచ్చి వైద్యులను సంప్రదించారు. ఆపరేషన్ ద్వారా సూదిని తొలగిస్తామని వైద్యులు తెలిపారు. సోమవారం ఆపరేషన్ నిర్వహించి శిశువు తొడలో నుంచి 2 మిల్లీమీటర్ల సూదిని వైద్యులు విజయవంతంగా తొలగించారు.తమ దవాఖానలో వాడే సూది 0.5 మిల్లీమీటర్లేనన్న సూపరింటెండెంట్ఈ ఘటనపై దవాఖాన సూపరింటెండెంట్ అజ్మీరా మాట్లాడుతూ.. శిశువు తొడలో లభించిన సూది 2 మిల్లీమీటర్ల పరిమాణంలో ఉందని తెలిపారు. తమ దవాఖానలో శిశువులకు టీకాలు వేసేందుకు 0.5 మిల్లీమీటర్ల సూది మాత్రమే ఉపయోగిస్తామని చెప్పారు.శిశువుకు ఈ సూది తమ దవాఖానలోనే ఇరుక్కుందా? లేక బయట ఏదైనా ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందిన సమయంలో జరిగిందా? అనే అంశంపై విచారణ జరుపుతామని సూపరింటెండెంట్ తెలిపారు. తమ దవాఖానలోనే ఈ ఘటన జరిగిందని విచారణలో తేలితే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.శిశువు తొడలో సూది ఇరుక్కున్న ఘటనపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వ దవాఖానల్లో వైద్య ప్రక్రియలపై మరింత పర్యవేక్షణ చేపట్టాలని

## సెమీ అటానమస్ జీఓ నంబర్ 99 అమలుపై డీఎంఈకి వినతి



హైదరాబాద్ బ్యూరో, (ఆరోగ్యజ్యోతి): రిమ్స్ ఆదిలాబాద్‌లో సెమీ అటానమస్ విధానం, జీఓ నంబర్ 99 నిబంధనలను పూర్తిస్థాయిలో అమలు చేయడంతో పాటు వైద్యులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ రిమ్స్ కాంట్రాక్ట్ వైద్యుల సంఘం ప్రతినిధులు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ వాణిని కలిసి వినతిపత్రం సమర్పించారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో డాక్టర్ వెంకట్ రెడ్డి, డాక్టర్ సందీప్ జాదవ్, డాక్టర్ ఓం ప్రకాష్, డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ నాగరాజ్, డాక్టర్ సంజయ్ గావలే, డాక్టర్ రవీందర్, డాక్టర్ సింధూర తదితరులు ఉన్నారు. రిమ్స్ లో వైద్యులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను డీఎంఈ దృష్టికి తీసుకెళ్లారు. రిమ్స్ కు సెమీ అటానమస్ హోదా ఉన్నప్పటికీ సంబంధిత నిబంధనలు, జీఓ నంబర్ 99ను పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం వల్ల వైద్యులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రతినిధులు వివరించారు. ముఖ్యంగా ఉద్యోగ భద్రత, నిబంధనల అమలులో స్పష్టత లేకపోవడం వంటి అంశాల కారణంగా పలువురు వైద్యులు రిమ్స్ ను వీడుతున్న పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.వైద్యులు రిమ్స్ ను వీడటంతో స్పెషలిస్ట్ వైద్య సేవలపై ప్రభావం పడుతోందని, దీనివల్ల ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించడంలో ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని డీఎంఈకి వివరించారు.రిమ్స్ వైద్యుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా దృష్టి సారించాలని, ఎగ్జిక్యూటివ్ బాడీ సమావేశాన్ని నిర్వహించి సమస్యలపై చర్చించి తగిన నిర్ణయాలు తీసుకోవాలని వారు కోరారు. సెమీ అటానమస్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేసి, వైద్యులకు మెరుగైన ఉద్యోగ భద్రత కల్పిస్తే రిమ్స్‌లో మరింత మంది నిపుణులైన వైద్యులు చేరేందుకు, కొనసాగేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.వైద్యులకు అవసరమైన భద్రత, స్పష్టమైన నిబంధనలు కల్పించడం ద్వారా రిమ్స్ లో వైద్యుల సంఖ్య పెరగడంతో పాటు ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు మరింత మెరుగ్గా అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.వైద్యుల సమస్యలను ఓపికగా విని, సానుకూలంగా స్పందించిన డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ వాణికి కాంట్రాక్ట్ వైద్యుల సంఘం ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. సమస్యల పరిష్కారానికి డీఎంఈ సానుకూలంగా స్పందించడంతో వైద్యులు ఆశాభావం వ్యక్తం చేశారు.డీఎంఈని కలిసిన వారిలో డాక్టర్ వెంకట్ రెడ్డి, డాక్టర్ సందీప్ జాదవ్, డాక్టర్ ఓం ప్రకాష్, డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ నాగరాజ్, డాక్టర్ సంజయ్ గావలే, డాక్టర్ రవీందర్, డాక్టర్ సింధూర తదితరులు ఉన్నారు.

## నర్సింగ్ ఫీజుల ఫిక్సేషన్ జీవోకు ఆమోదమెప్పుడు?....

### రెండేళ్లుగా నిలిచిపోయిన ప్రక్రియ.. ఏడాదిగా ఆర్థిక శాఖలోనే ఫైల్

### 50 వేల మంది నర్సింగ్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో తీవ్ర ఇబ్బందులు



హైదరాబాద్,(ఆరోగ్యజ్యోతి): రాష్ట్రంలో నర్సింగ్ విద్యను ప్రోత్సహిస్తామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం నర్సింగ్ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. నర్సింగ్ కోర్సులకు సంబంధించిన ఫీజుల ఫిక్సేషన్ ప్రక్రియ రెండేళ్లుగా పూర్తికాకపోవడం, సంబంధిత జీవోకు తుది ఆమోదం లభించకపోవడంతో వేలాది మంది విద్యార్థులు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఇటీవల సనత్‌నగర్ టిమ్స్ ప్రారంభోత్సవం సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్య, వైద్యరంగాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. విద్యపై చేసే వ్యయాన్ని కేవలం ఖర్చుగా కాకుండా భవిష్యత్తుకు పెట్టుబడిగా ప్రభుత్వం భావిస్తోందని పేర్కొన్నారు. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు మెరుగైన విద్యతో పాటు విద్యార్థులకు నైపుణ్యాలు అందిస్తే ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోగలరని చెప్పారు. ముఖ్యంగా నర్సింగ్ విద్యార్థులకు విదేశాల్లో విస్తృతమైన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, విదేశీ భాషలను నేర్చుకుంటే మంచి వేతనాలు పొందే అవకాశం ఉంటుందని సీఎం పేర్కొన్నారు.అయితే ఈ ప్రకటనలకు భిన్నంగా నర్సింగ్ విద్యార్థుల ఫీజుల సమస్య పరిష్కారం కాకపోవడంపై విద్యార్థులు, కళాశాలల యాజమాన్యాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

**మూడు సంవత్సరాలకు ఒకసారి ఫీజుల నిర్ధారణ**

తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ (టీజీఏఎఫ్ఆర్సీ) నర్సింగ్ సహా వివిధ వృత్తి విద్యా కోర్సుల ఫీజులను నిర్ణయిస్తుంది. సాధారణంగా మూడు సంవత్సరాలకు ఒకసారి ఫీజులను సమీక్షించి, కొత్త ఫీజులను సిఫారసు చేస్తుంది. ఈ సిఫారసుల ఆధారంగా ప్రభుత్వం జీవో జారీ చేసిన తర్వాతే సంబంధిత ఫీజుల వివరాలు అధికారికంగా అమల్లోకి వస్తాయి. 2023--26 కాలానికి సంబంధించి మొత్తం 13 కోర్సులకు ఫీజులను టీజీఏఎఫ్ఆర్సీ నిర్ణయించి ప్రభుత్వానికి సిఫారసులు పంపినట్లు సమాచారం. ఈ సిఫారసుల ఆధారంగా 2024 జూలై 20న ప్రభుత్వం జీవో 34ను విడుదల చేసింది. అయితే ఆ తర్వాత నర్సింగ్ ఫీజుల ఫిక్సేషన్‌కు సంబంధించిన తదుపరి ప్రక్రియ ముందుకు సాగకపోవడంతో విద్యార్థులకు సమస్యలు కొనసాగుతున్నాయి.

**ఆర్థిక శాఖలో ఏడాదిగా పెండింగ్?**

నర్సింగ్ ఫీజుల ఫిక్సేషన్‌కు సంబంధించిన ఫైల్ సుమారు ఏడాది కాలంగా ఆర్థిక శాఖలోనే పెండింగ్‌లో ఉన్నట్లు కళాశాలల యాజమాన్యాలు చెబుతున్నాయి. ప్రభుత్వం నుంచి తుది నిర్ణయం వెలువడకపోవడంతో ఫీజు వివరాలు అధికారిక వెబ్‌సైట్లలో నమోదు కాకుండా నిలిచిపోయాయని పేర్కొంటున్నాయి.ఫీజు ఫిక్సేషన్ పూర్తయితేనే సంబంధిత అధికారిక పోర్టల్‌లో కొత్త ఫీజుల వివరాలు అందుబాటులోకి వస్తాయని, ఆ తర్వాతే ఆయా శాఖలకు నిధులు విడుదలై విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపులు జరిగే అవకాశం ఉంటుందని యాజమాన్యాలు వివరిస్తున్నాయి.

వెబ్‌సైట్‌లో 'నిల్'.. విద్యార్థులకు నిరాశ

2

## ఆరోగ్య పాఠశాల కార్యక్రమం

- విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ
- పాఠశాలలో కొత్త సౌకర్యాల ప్రారంభం
- విద్య, ఆరోగ్యానికి ప్రాధాన్యం
- కప్పర పాఠశాలలో కలెక్టర్



ఆదిలాబాద్, ఆగస్టు 24 ,(ఆరోగ్యజ్యోతి): తాంసి మండలం కప్పర గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మమేకమైన కలెక్టర్ విద్య, ఆరోగ్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఏకరూప దుస్తులను కలెక్టర్ పంపిణీ చేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.అనంతరం పాఠశాలలో

## నర్సింగ్ ఫీజుల ఫిక్సేషన్ జీవోకు ఆమోదమెప్పుడు?....



ప్రస్తుతం ఫీజు వివరాల కాలమ్‌లో 'నిల్'గా కనిపిస్తుండటంతో రెండేళ్లుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రక్రియ ముందుకు సాగడం లేదని విద్యార్థులు వాపోతున్నారు. దీంతో కుటుంబాలపై ఆర్థిక భారం పెరుగుతోందని చెబుతున్నారు.రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన సుమారు 50 వేల మంది నర్సింగ్ విద్యార్థులు ఈ సమస్య ప్రభావాన్ని ఎదుర్కొంటున్నారని విద్యార్థి సంఘాలు, కళాశాలల ప్రతినిధులు పేర్కొంటున్నారు.

బకాయిలు రూ.500 కోట్ల వరకు ఉన్నాయా?

నర్సింగ్ విద్యార్థులకు సంబంధించి స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు భారీగా పేరుకుపోయాయని, అవి సుమారు రూ.500 కోట్ల వరకు ఉండవచ్చని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. అయితే ఈ మొత్తంపై ప్రభుత్వం అధికారికంగా స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.నిధులు విడుదల కాకపోవడంతో విద్యార్థులకు ఇబ్బందులు ఏర్పడటమే కాకుండా, కళాశాలల నిర్వహణపై కూడా ఆర్థిక ఒత్తిడి పెరుగుతోందని యాజమాన్యాలు చెబుతున్నాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ఎదురుచూస్తున్న కళాశాలలు తమ నిర్వహణ ఖర్చులను సమకూర్చుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొంటున్నాయి.

ప్రభుత్వానికి పలుమార్లు విజ్ఞప్తులు

సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వం, సంబంధిత శాఖల అధికారులను పలుమార్లు కలిసినా స్పష్టమైన నిర్ణయం రాలేదని పలు నర్సింగ్ కళాశాలల యాజమాన్యాలు చెబుతున్నాయి. డిప్యూటీ సీఎంను కూడా పలుమార్లు కలిసి సమస్యను వివరించినప్పటికీ పరిష్కారం లభించలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఫీజుల ఫిక్సేషన్ ఫైల్ ఎక్కడ నిలిచిపోయింది? దానికి ఆమోదం ఎందుకు ఆలస్యమవుతోంది? విద్యార్థుల ప్రయోజనాలకు సంబంధించిన అంశంలో ఇంతకాలం జాప్యం ఎందుకు జరుగుతోంది? అనే ప్రశ్నలు ఇప్పుడు తెరపైకి వస్తున్నాయి.

### మాటల్లో ప్రాధాన్యం.. చేతల్లో ఆలస్యం ఎందుకు?

నర్సింగ్ విద్యకు దేశంలోనే కాకుండా విదేశాల్లోనూ మంచి అవకాశాలు ఉన్నాయని ప్రభుత్వం చెబుతోంది. ఆరోగ్య రంగంలో నర్సుల కొరత, అంతర్జాతీయంగా పెరుగుతున్న డిమాండ్ నేపథ్యంలో నర్సింగ్ విద్యార్థులకు నైపుణ్యాలు పెంపొందిస్తే మెరుగైన ఉద్యోగ అవకాశాలు లభించే అవకాశం ఉంది.అలాంటి కీలకమైన రంగంలో విద్యార్థులకు ప్రభుత్వం అందించాల్సిన స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ సకాలంలో అందకపోవడం విద్యార్థుల్లో ఆందోళన కలిగిస్తోంది. ప్రభుత్వం ఒకవైపు నర్సింగ్ విద్యకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెబుతూ, మరోవైపు ఫీజుల ఫిక్సేషన్ వంటి కీలక నిర్ణయాల్లో జాప్యం చేయడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని విమర్శలు వస్తున్నాయి.

వెంటనే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్

నర్సింగ్ ఫీజుల ఫిక్సేషన్‌కు సంబంధించిన ఫైల్‌ను ప్రభుత్వం వెంటనే పరిశీలించి తుది ఆమోదం ఇవ్వాలని విద్యార్థి సంఘాలు, నర్సింగ్ కళాశాలల యాజమాన్యాలు డిమాండ్ చేస్తున్నాయి. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను కూడా త్వరితగతిన విడుదల చేయాలని కోరుతున్నాయి.నర్సింగ్ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ అంశాన్ని అత్యవసరంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొంటున్నారు. ఫీజుల ఫిక్సేషన్‌పై ప్రభుత్వం ఎప్పుడు తుది నిర్ణయం తీసుకుంటుందో, పెండింగ్ బకాయిలను ఎప్పటిలోగా చెల్లిస్తుందో స్పష్టత ఇవ్వాలని విద్యార్థులు కోరుతున్నారు.

## నేత్రదానం ఎవరు చేయవచ్చు..?
## అవగాహన కల్పించడంలో అధికారుల నిర్లక్ష్యమేనా?
## - స్వచ్ఛంద సంస్థలకు ప్రోత్సాహం కరవు



నేత్రదానం వంటి ప్రజారోగ్య అంశాలపై స్వచ్ఛంద సంస్థలు కీలక పాత్ర పోషించగలవు. గ్రామాలు, గిరిజన ప్రాంతాలు, పాఠశాలలు, కళాశాలలు, మహిళా సంఘాలు, యువజన సంఘాల ద్వారా అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించే సామర్థ్యం స్వచ్ఛంద సంస్థలకు ఉంది.

కానీ నేత్రదానం వంటి అంశాలపై పనిచేసేందుకు అవసరమైన ప్రాజెక్టులు, సాంకేతిక సహకారం, శిక్షణ, ప్రచార సామగ్రి, నిధుల అవకాశాలు స్వచ్ఛంద సంస్థలకు అందుబాటులోకి రావాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ శాఖలు, ఆసుపత్రులు, నేత్రదాన సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేస్తే ప్రజల్లో అవగాహన మరింత విస్తరించవచ్చు.

### ప్రచారానికి కొత్త విధానం అవసరం

నేత్రదానం గురించి కేవలం పోస్టర్లు, ప్రకటనలకే పరిమితం కాకుండా సామాజిక మాధ్యమాలు, స్థానిక పత్రికలు, యూట్యూబ్ ఛానళ్లు, గ్రామసభలు, ఆరోగ్య శిబిరాలు, పాఠశాలలు, కళాశాలల ద్వారా నిరంతర ప్రచారం నిర్వహించాలి. నేత్రదానం గురించి ఉన్న అపోహలను తొలగిస్తూ, శాస్త్రీయ సమాచారాన్ని సులభమైన భాషలో ప్రజలకు అందించాలి.

సంభవించినప్పుడు కుటుంబ సభ్యులు వెంటనే సంబంధిత నేత్రదాన కేంద్రం లేదా అధికారిక వైద్య సంస్థను సంప్రదించడం అవసరం.

### అవగాహన కార్యక్రమాలు ఎక్కడ?

నేత్రదానం పక్షోత్సవాలు ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నప్పటికీ, అనేక ప్రాంతాల్లో ప్రజలకు ఈ కార్యక్రమాల గురించి పెద్దగా తెలియకపోవడం ఆందోళన కలిగించే అంశం. ప్రభుత్వ ఆరోగ్యశాఖ అధికారులు, స్థానిక వైద్య సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు కలిసి గ్రామస్థాయి వరకు ప్రచారం నిర్వహిస్తే మరింత మందికి సమాచారం చేరే అవకాశం ఉంటుంది.అయితే కొన్ని ప్రాంతాల్లో ప్రభుత్వ విభాగాల ప్రచార కార్యక్రమాలు పరిమితంగానే కనిపిస్తున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. కేవలం పక్షోత్సవాల సమయంలో ఒకటి రెండు కార్యక్రమాలు నిర్వహించడం కాకుండా ఏడాది పొడవునా ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా కార్యాచరణ రూపొందించాల్సిన అవసరం ఉంది.

### స్వచ్ఛంద సంస్థలకు ప్రాజెక్టులు.. ప్రచారానికి సహకారం ఎక్కడ?

### అధికారుల పనితీరుపై సమీక్ష అవసరం

నేత్రదాన పక్షోత్సవాలు నిర్వహించడం మాత్రమే కాకుండా వాటి ద్వారా ఎంతమంది ప్రజలకు అవగాహన కల్పించారు? ఎన్ని అవగాహన కార్యక్రమాలు జరిగాయి? ఎన్ని సంస్థలు భాగస్వామ్యం అయ్యాయి? ప్రజల నుంచి ఎంత స్పందన వచ్చింది? వంటి అంశాలపై ఆరోగ్యశాఖ అధికారులు సమీక్ష నిర్వహించాల్సిన అవసరం ఉంది.నేత్రదానం ఒక రోజు కార్యక్రమం కాదు.. నిరంతర సామాజిక అవగాహన కార్యక్రమం. ప్రభుత్వ శాఖలు చొరవ తీసుకుని, స్వచ్ఛంద సంస్థలకు అవకాశం కల్పించి, వైద్య సంస్థల సహకారంతో విస్తృత ప్రచారం నిర్వహిస్తే నేత్రదానంపై ప్రజల్లో మరింత చైతన్యం తీసుకురావచ్చు.ఒకరి మరణం తర్వాత కూడా మరొకరి జీవితంలో వెలుగులు నింపే అవకాశం ఉంటుంది. నేత్రదానంపై అవగాహన పెంచడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత.

## వైరల్ ఫీవర్... ఫ్లూ.. లక్షణాల్లో అసలు తేడాలు ఇవే.!

ఇంటర్నెట్ డెస్క్,(ఆరోగ్యజ్యోతి): జ్వరం, దగ్గు, గొంతు నొప్పి, ఒళ్లు నొప్పులు కనిపించగానే చాలామంది దాన్ని సాధారణ వైరల్ జ్వరంగా భావిస్తుంటారు. అయితే కొన్ని సందర్భాల్లో అవి ఫ్లూ లక్షణాలు కూడా కావచ్చు. సాధారణ వైరల్ ఇన్ఫెక్షన్‌కు, ఫ్లూకు మధ్య కొన్ని తేడాలు ఉంటాయి. ముఖ్యంగా ఫ్లూ లక్షణాలు ఒక్కసారిగా మొదలై తీవ్రంగా ఉండే అవకాశం ఉంది. వాతావరణంలో మార్పులు వచ్చినప్పుడు జ్వరం, దగ్గు, జలుబు, గొంతు నొప్పి, ఒళ్లు నొప్పులు వంటి సమస్యలు ఎక్కువగా కనిపిస్తాయి. అయితే ప్రతి జ్వరం ఫ్లూ అని చెప్పలేం. అదే సమయంలో ఫ్లూ లక్షణాలను సాధారణ జ్వరంగా కూడా నిర్లక్ష్యం చేయకూడదు.

### వైరల్ జ్వరానికి, ఫ్లూకి తేడా ఏంటి?

సాధారణ వైరల్ ఇన్ఫెక్షన్ వచ్చినప్పుడు జ్వరం, అలసట, గొంతు నొప్పి, ముక్కు కారడం, దగ్గు, ఒళ్లు నొప్పులు వంటి లక్షణాలు కనిపించవచ్చు. ఇవి ఏ వైరస్ సోకింది, వ్యక్తి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉంది అనే దానిపై ఆధారపడి తక్కువగా లేదా ఎక్కువగా ఉండొచ్చు.

ఫ్లూ విషయంలో మాత్రం లక్షణాలు సాధారణంగా ఒక్కసారిగా మొదలవుతాయి. జ్వరం, పొడి దగ్గు, తలనొప్పి, కండరాలు, కీళ్ల నొప్పులు, గొంతు నొప్పి, ముక్కు కారడం, తీవ్రమైన నీరసం వంటి సమస్యలు ఉండొచ్చు. కొందరిలో దగ్గు రెండు వారాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం కూడా కొనసాగవచ్చు.

అందుకే జ్వరం, ఒళ్లు నొప్పులు, తీవ్రమైన నీరసం, దగ్గు వంటి లక్షణాలు ఒక్కసారిగా ఎక్కువైతే వైద్యులని సంప్రదించడం మంచిది. కేవలం లక్షణాలను చూసి మనకు ఫ్లూ వచ్చిందని స్వయంగా నిర్ధారించుకోకూడదు. ఇతర శ్వాసకోశ వైరస్‌లు కూడా ఇలాంటి లక్షణాలను కలిగించవచ్చు. అవసరమైతే వైద్యులు పరీక్షలు చేయించి కారణాన్ని నిర్ధారిస్తారు.

### ఇంట్లో ఎవరికైనా ఫ్లూ లక్షణాలు ఉంటే ఏం చేయాలి?

ఇంట్లో ఎవరికైనా జ్వరం, దగ్గు లేదా ఫ్లూ వంటి లక్షణాలు కనిపిస్తే ముందుగా వారికి తగినంత విశ్రాంతి ఇవ్వాలి. వీలైనంత వరకు ఇంట్లోని ఇతర కుటుంబ సభ్యులకు దూరంగా ఉండేలా చూడాలి. అనారోగ్యంగా ఉన్న వ్యక్తి రద్దీగా ఉండే ప్రదేశాలకు వెళ్లకుండా ఇంట్లోనే ఉండటం మంచిది. ఇలా చేయడం వల్ల ఇతరులకు ఇన్ఫెక్షన్ సోకే ప్రమాదాన్ని తగ్గించవచ్చు. గదిలోకి స్వచ్ఛమైన గాలి వచ్చేలా కిటికీలు తెరిచి ఉంచాలి. ఇంట్లో గాలి సరిగా ప్రసరించేలా చూడాలి. ముఖ్యంగా మూసి ఉన్న, రద్దీగా ఉండే ప్రదేశాల్లో ఎక్కువసేపు ఉండకుండా జాగ్రత్త పడాలి.

### చేతులు, ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచాలి

- ఇన్ఫెక్షన్లు వ్యాపించకుండా చేతుల పరిశుభ్రత చాలా ముఖ్యం. సబ్బు, నీటితో చేతులను తరచూ శుభ్రంగా కడుక్కోవాలి.
- దగ్గినప్పుడు లేదా తుమ్మినప్పుడు నోరు, ముక్కును టిష్యూ లేదా మోచేతితో కప్పుకోవాలి. ఉపయోగించిన టిష్యూలను వెంటనే చెత్తలో వేయాలి.
- ఇంట్లో తరచుగా చేతులు తాకే డోర్‌నాబ్‌లు, కుళాయిలు, మొబైల్ ఫోన్లు వంటి వస్తువులను కూడా క్రమం తప్పకుండా శుభ్రం చేయడం మంచిది.

అవసరమైతే మాస్క్ ధరించాలి



ఇంట్లో ఎవరికైనా జ్వరం, దగ్గు లేదా ఫ్లూ వంటి లక్షణాలు ఉంటే వారితో సన్నిహితంగా ఉండకుండా జాగ్రత్త పడాలి. అవసరమైన సందర్భాల్లో మాస్క్ ధరించవచ్చు. ముఖ్యంగా రద్దీగా ఉండే లేదా గాలి సరిగా ప్రసరించని ప్రదేశాల్లో మాస్క్ ఉపయోగించడం ద్వారా ఇన్ఫెక్షన్ వ్యాప్తి ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. సాధారణ వైరల్ జ్వరమా లేదా ఫ్లూనా అనేది కేవలం లక్షణాలను చూసి కచ్చితంగా చెప్పడం సాధ్యం కాదు. లక్షణాలు తీవ్రంగా ఉంటే లేదా అకస్మాత్తుగా ఎక్కువైతే వైద్యులని సంప్రదించడం సురక్షితం.

## ఆరోగ్య పాఠశాల కార్యక్రమం



ఏర్పాటు చేసిన కంప్యూటర్ గదిని కలెక్టర్ ప్రారంభించారు. డిజిటల్ విద్యకు ప్రాధాన్యం పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కంప్యూటర్ విద్య ద్వారా భవిష్యత్తు అవకాశాలను మరింత విస్తరించుకోవచ్చని పేర్కొన్నారు. పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కిచెన్ గార్డెన్‌ను కూడా ప్రారంభించారు. విద్యార్థుల్లో ప్రకృతి పట్ల అవగాహన పెంపొందించడంతో పాటు పౌష్టికాహార ప్రాధాన్యాన్ని తెలియజేయడంలో ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని అన్నారు. పరిశుభ్రమైన వాతావరణంలో విద్యాభ్యాసం జరగాల్సిన అవసరాన్ని వివరించారు.అదే విధంగా పాఠశాలలో నిర్మించిన మరుగుదొడ్లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. విద్యార్థులకు పరిశుభ్రమైన మౌలిక వసతులు అందుబాటులో ఉండడం విద్యా ప్రమాణాల మెరుగుదలకు దోహదపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధిలో గ్రామస్థులు, ఉపాధ్యాయులు భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, డీఆర్‌డీఓ రవీందర్, పంచాయతీరాజ్ ఈఈ శివరాం, తహసీల్దార్ గణేష్, ఎంపీడీఓ గడ్డం మోహన్ రెడ్డి, ఎంఈఓ శ్రీకాంత్, సర్పంచ్ గంగ్రత్ అరుణ్, ఎంపీఓ అవినాష్, ప్రధానోపాధ్యాయుడు ఆనంద్, ఆత్మ చైర్మన్ నారాయణ, ఏఏపీసీ చైర్మన్ ఇందిరా, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





## నిమ్స్‌లో ఫీటల్ ఎకోకార్డియోగ్రఫీపై రాష్ట్రస్థాయి సీఎంఈ



హైదరాబాద్,(ఆరోగ్యజ్యోతి): నిజామ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) కార్డియాలజీ విభాగం ఆధ్వర్యంలో "ఫీటల్ ఎకోకార్డియోగ్రఫీ: ప్రాథమిక అంశాల నుంచి నైపుణ్యం వరకు" అనే అంశంపై రాష్ట్రస్థాయి నిరంతర వైద్య విద్యా కార్యక్రమం (సీఎంఈ)ను నిమ్స్ ఆడిటోరియంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ సీఎంఈలో కార్డియాలజిస్టులు, రేడియాలజిస్టులు, గైనకాలజిస్టులు పాల్గొన్నారు. పిండం గుండె పరీక్షలు, పుట్టుకతో వచ్చే గుండె జబ్బుల (సీహెచ్‌డీ) ముందస్తు నిర్ధారణ, గుండె రిథమ్ సమస్యల గుర్తింపు, నిర్వహణ తదితర అంశాలపై నిపుణులు ప్రసంగాలు, శాస్త్రీయ చర్చలు నిర్వహించారు. డాక్టర్ సలోమి, డాక్టర్ కవిత చింతల, డాక్టర్ నితిన్ రావు, డాక్టర్ ప్రవీణ్ వివిధ శాస్త్రీయ అంశాలపై ప్రసంగించారు. డాక్టర్ టి. సదానంద్ రెడ్డి, డాక్టర్ రాజని, డాక్టర్ కె. ఉమాదేవి, డాక్టర్ ప్రవీణ్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష కేసుల ప్రదర్శనలు నిర్వహించారు. ఫీటల్ ఎకోకార్డియోగ్రఫీలో ఎదురయ్యే క్లిష్ట పరిస్థితులు, వాటిని గుర్తించే విధానాలపై వైద్యులకు అవగాహన కల్పించారు.

**ముందస్తు నిర్ధారణపై దృష్టి**

గర్భస్థ శిశువుల్లో గుండెకు సంబంధించిన సమస్యలను ముందుగానే గుర్తించడం ద్వారా ప్రసవానికి ముందు, ప్రసవ సమయంలో, ప్రసవం అనంతరం తీసుకోవాల్సిన వైద్య చర్యలను మెరుగ్గా ప్రణాళిక చేసుకునే అవకాశం ఉంటుందని నిపుణులు వివరించారు. ముఖ్యంగా పుట్టుకతో వచ్చే గుండె జబ్బులను (సీహెచ్‌డీ) ప్రారంభ దశలో గుర్తించడం, గుండె రిథమ్‌లో వచ్చే అసాధారణతలను నిర్ధారించడం వంటి అంశాలపై సీఎంఈలో ప్రత్యేకంగా చర్చించారు. కార్యక్రమం ముగింపులో వైద్యుల కోసం క్విజ్ పోటీ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం డాక్టర్ రమా కుమారి ఎన్. ముగింపు ప్రసంగం చేయడంతో కార్యక్రమం ముగిసింది. ఈ సీఎంఈకి 2 టీఎస్ఎంసీఐ క్రెడిట్ గంటలు లభించాయి. ఈ సదస్సులో నిమ్స్ కార్డియాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ ఎన్. రమా కుమారి, ప్రముఖ సీనియర్ కార్డియాలజిస్టులు ప్రొఫెసర్ డాక్టర్ ఓ. సాయి సతీష్, ప్రొఫెసర్ డాక్టర్ బి. శ్రీనివాస్, ప్రొఫెసర్ డాక్టర్ దయాసాగర్ రావు, డాక్టర్ నర్మద, డాక్టర్ టి. సదానంద్ రెడ్డి, డాక్టర్ రాజని, డాక్టర్ కవిత చింతల, డాక్టర్ కె. ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు. ఫీటల్ ఎకోకార్డియోగ్రఫీపై వైద్య నిపుణుల మధ్య జ్ఞాన మార్పిడికి, తాజా వైద్య విధానాలపై చర్చలకు ఈ సీఎంఈ వేదికగా నిలిచింది.

## 'ఎంబీబీఎస్, బీడీఎస్' మెరిట్ లిస్టు విడుదల

హైదరాబాద్,(ఆరోగ్యజ్యోతి): ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో 2026-27 విద్యా సంవత్సరానికి కాంపిటెంట్ అథారిటీ కోటా(కన్వీనర్ కోటా) ప్రవేశాలకు రిజిస్టర్ చేసుకున్న అభ్యర్థుల ప్రొవిజనల్ మెరిట్ లిస్టును కాళోజీ హెల్త్ వర్సిటీ సోమవారం విడుదల చేసింది. రిజిస్టర్ చేసుకున్న అభ్యర్థుల ప్రొవిజినల్ మెరిట్ లిస్టుతోపాటు, ప్రవేశాలకు అనర్హులైన అభ్యర్థుల జాబితాను వర్సిటీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. అభ్యర్థులు వర్సిటీ వెబ్‌సైట్‌లో తమ వివరాలు, మెరిట్‌లిస్టులో తమ పేర్లు, అనర్హులు జాబితాలో తమ వివరాలు పరిశీలించుకోవాలని అధికారులు సూచించారు. ప్రొవిజనల్ మెరిట్ లిస్ట్ లేదా అనర్హుల జాబితాపై అభ్యంతరాలు, ఫిర్యాదులు ఉంటే బుధవారం మధ్యాహ్నం 12 గంటల్లోగా సమర్పించాలని సూచించింది. ఫిర్యాదులను పరిశీలించి, నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించిన అనంతరం అర్హులైన అభ్యర్థుల తుది మెరిట్ లిస్ట్, సీట్ల మ్యాట్రిక్స్, మొదటి విడత కౌన్సెలింగ్‌కు వెబ్ ఆప్షన్లు నమోదు నోటిఫికేషన్ తదితర వివరాలను యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో ప్రకటించనున్నారు. మార్గదర్శకాలు, నోటిఫికేషన్లకు వెబ్‌సైట్ ఝఝఝ.ూఅతీబప్తర్.వశ్రీఖఅ ష్ఘుఋ.ష్రశీజ.అఅ క్రమం తప్పకుండా సందర్శించాలని వర్సిటీ కోరింది.

**డిప్లొమా ఇన్ ఫార్మసీ స్పాట్ అడ్మిషన్లు**

హైదరాబాద్, ఆగస్టు 24 ,(ఆరోగ్యజ్యోతి): రెండేండ్ల డిప్లొమా ఇన్ ఫార్మసీ స్పాట్ అడ్మిషన్ల షెడ్యూల్ విడుదలయ్యింది. ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ కాలేజీల్లోని సీట్ల భర్తీకి అధికారులు షెడ్యూల్‌ను విడుదల చేశారు. మంగళవారం నుంచి ఈ నెల 28 వరకు కాలేజీల్లో దరఖాస్తు చేసుకోవాలని సాంకేతిక విద్యామండలి కార్యదర్శి పుల్లయ్య సూచించారు. వివరాలకు 80089 08304 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.



## ఆరోగ్యశ్రీని దెబ్బతీస్తున్న కాంగ్రెస్ సర్కార్

**రూ. 1,400 కోట్ల బకాయిలు వెంటనే చెల్లించాలి: హరీశ్‌రావు**



హైదరాబాద్,(ఆరోగ్యజ్యోతి): ఆరోగ్యశ్రీ బకాయిలు, సిబ్బందికి జీతాలు చెల్లించడంలో వైఫల్యం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు మండిపడ్డారు. ఆరోగ్యశ్రీపై ఎందుకంత కక్ష అని సీఎం రేవంత్ రెడ్డిపై ఒధ్వజమెత్తారు. ఆరోగ్యశ్రీ సిబ్బంది ఆవేదన వింటే గుండె కలిచి వేస్తోందని హరీశ్‌రావు అన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఖరీదైన వైద్యాన్ని ఉచితంగా అందిస్తూ, ఎన్నో కుటుంబాలకు అండగా నిలిచిన ఆరోగ్యశ్రీ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులకు ఆరోగ్యశ్రీ నిధులు విడుదల చేయడం లేదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల నిధులు విడుదల కాకపోవడంతో ఆరోగ్యశ్రీ విభాగంలో పనిచేస్తున్న సిబ్బందికి 18 నెలలుగా జీతాలు చెల్లించడం లేదని చెప్పారు. నెలల తరబడి జీతాలు లేకుండా సిబ్బంది ఎలా బతకాలి? వారి కుటుంబాల పరిస్థితి ఏమిటి? పిల్లల స్కూల్ ఫీజులు, ఇంటి అద్దెలు, కుటుంబ ఖర్చులు ఎలా భరించాలి అని హరీశ్‌రావు ప్రశ్నించారు. ప్రతి నెల 1వ తేదీకే వేతనాలు చెల్లిస్తాం అని హామీ ఇచ్చారు. మరి మీ సమాధానం ఏంటని నిలదీశారు. సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రులకీ 2023 నవంబర్ నుంచి ఇప్పటివరకు ఆరోగ్యశ్రీ నిధులు ఒక రూపాయి కూడా ఎందుకు విడుదల కాలేదని తెలిపారు. దాదాపు 24 కోట్లు ఆరోగ్యశ్రీ నిధులు పెండింగ్ లో ఉందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ ఆస్పత్రిలో కూడా ఇదే పరిస్థితి ఉందన్నారు. నిధులు విడుదల చేయకపోవడం వల్ల ఆసుపత్రుల నిర్వహణ, రోగుల సంరక్షణ, మందులు, వైద్య పరికరాలపై ప్రభావం పడ్డది, సేవలు అందడంలేదని హరీశ్‌రావు తెలిపారు. ఇదే సమయంలో ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులకు కూడా నెలల తరబడి బిల్లులు పెండింగ్‌లో పెట్టారని అన్నారు. ఆసుపత్రులకు బకాయిలు చెల్లించకపోతే వైద్యులు, నర్సింగ్ సిబ్బంది జీతాలు, మందులు, పరికరాల కొనుగోళ్లు, ఆసుపత్రి నిర్వహణపై తీవ్ర ఆర్థిక భారం పడుతుందన్నారు. ఆరోగ్యశ్రీ రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతామని గొప్పగా ప్రకటించారు. కానీ అది ప్రకటనలకే పరిమితమయ్యిందని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ కవరేజీ పెంచామని చెప్పుకుంటున్న ప్రభుత్వం.. మరోవైపు రోజురోజుకూ ఆరోగ్యశ్రీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తోందని హరీశ్‌రావు విమర్శించారు. బకాయిలు పేరుకుపోతూ, ఆరోగ్యశ్రీ సేవలు కొనసాగించడమే ఆసుపత్రులకు భారంగా మారితే.. చివరకు నష్టపోయేది ఎవరు? పేద రోగులే కదా అని ప్రశ్నించారు. పేద ప్రజల ప్రాణాలతో ముడిపడి ఉన్న ఆరోగ్యశ్రీకి నిధుల కొరత ఎందుకు వచ్చిందని అడిగారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల మధ్య ఎలాంటి తేడా చూపకుండా, సీనియారిటీ, ఫస్ట్ కమ్--ఫస్ట్ సర్వ్ ప్రాతిపదికన ఆరోగ్యశ్రీ నిధులను విడుదల చేయాలన్నారు. ఆరోగ్యశ్రీ కింద చికిత్స అందించిన ఆసుపత్రులకు పెండింగ్‌లో ఉన్న రూ.1,400 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని, 18 నెలలుగా పెండింగ్‌లో ఉన్న సిబ్బంది జతాలు తక్షణమే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేసే కుట్రలు ఆపాలని.. పేదల ప్రాణాధారమైన ఆరోగ్యశ్రీని కాపాడాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కోరారు..

# ఉద్యోగుల ఆరోగ్య పథకానికి కొత్త మెలికలు!

- చందాలు వసూలు చేసి.. వైద్యానికి పరిమితులా?
- మూడు లక్షల పరిమితిపై ఉద్యోగులు, పెన్షనర్లలో ఆగ్రహం
- ఉత్తర్వులు వెంటనే ఉపసంహరించుకోవాలని యూనియన్ డిమాండ్

హైదరాబాద్,(ఆరోగ్యజ్యోతి): ఉద్యోగులు, పెన్షనర్ల నుంచి ఆరోగ్య పథకం కోసం చందాలు వసూలు చేస్తూ, అదే పథకంలో వైద్య సేవలకు పరిమితులు విధించడంఅంతవరకు సమంజసమని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాదవ్ నాయక్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఉద్యోగులు, పెన్షనర్లకు నిజమైన ప్రయోజనం చేకూర్చాల్సిన ఆరోగ్య పథకాన్ని నిబంధనల పేరుతో మరింత సంక్లిష్టం చేయడం వల్ల అత్యవసర సమయంలో బాధితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, పెన్షనర్ల మూల వేతనం నుంచి ఒకటిన్నర శాతం చొప్పున మే నెల నుంచి మినహాయించుకుంటున్నప్పటికీ, నాలుగు నెలలు గడుస్తున్నా ప్రభుత్వం తన వాటా ఒకటిన్నర శాతం చెల్లించకపోవడం ఏమిటని యాదవ్ నాయక్ నిలదీశారు. ఉద్యోగులు, పెన్షనర్లకు అన్ని రకాల ఉచిత వైద్య సేవలు అందించాల్సిన ప్రభుత్వం, చందాలు తీసుకుని కూడా నగదు రహిత వైద్యాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం అన్యాయమన్నారు.

ఈ నెల ఇరవై రెండో తేదీన జారీ చేసిన ప్రొసీడింగ్ నంబర్ 01/ఈహెచ్‌సీటీ/ఎన్ఈహెచ్ఎస్/1505/2026 ద్వారా ఉద్యోగులకు ప్రయోజనం కలిగించే విధానాల కంటే నష్టదాయకమైన నిబంధనలను తీసుకువచ్చారని ఆయన విమర్శించారు. రాష్ట్రంలోని ప్రైవేటు ఆసుపత్రులతో నగదు రహిత వైద్యం కోసం పూర్తి స్థాయిలో ఒప్పందాలు కుదుర్చుకోకుండానే కాలయాపన చేయడం వల్ల ఉద్యోగులు, పెన్షనర్లు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

ఆపదలో ఉన్న రోగి ముందు వెల్‌నెస్ సెంటర్‌కే



వెళ్లాలా?

రాష్ట్రంలోని ఉద్యోగులు, పెన్షనర్లు ముందుగా ప్రభుత్వ వెల్‌నెస్ సెంటర్‌కు వెళ్లి పరీక్షలు చేయించుకుని, అక్కడి వైద్యుల సిఫారసు మేరకే ఇతర ఆసుపత్రులకు వెళ్లాలనే నిబంధన సరైనది కాదని యాదవ్ నాయక్ అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రోగి ప్రాణాలను కాపాడటం ముఖ్యమా? లేక ముందుగా నిబంధనలు పూర్తి చేయడమే ముఖ్యమా? అని ప్రశ్నించారు.

ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందినా మూడు లక్షల రూపాయల వరకు మాత్రమే వైద్యం అందిస్తామని, అంతకుమించి ఖర్చు అవసరమైతే ట్రస్టు అనుమతి తీసుకోవాలనే నిబంధన విధించడం వెనుక ప్రభుత్వ ఉద్దేశం ఏమిటో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. నేటి పరిస్థితుల్లో చిన్నచిన్న వైద్య చికిత్సలకే లక్షల రూపాయలు ఖర్చవుతున్నాయని, మరి తీవ్రమైన వ్యాధులు, పెద్ద శస్త్రచికిత్సలు, అత్యవసర చికిత్సల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.

**చందా ఉద్యోగులది.. ఆంక్షలు మాత్రం ప్రభుత్వానివా?....**

ఉద్యోగులు, పెన్షనర్లు తమ జీతాల నుంచి చందాలు చెల్లిస్తున్న ఆరోగ్య పథకంలో వారికి పరిమితులు, షరతులు విధించడం ఎందుకని యాదవ్ నాయక్ ప్రశ్నించారు. ఆరోగ్య పథకాన్ని ఉద్యోగుల నిజమైన రక్షణ కవచంగా మార్చాలని, రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో పరిమితి లేని నగదు రహిత ఉచిత వైద్య సేవలు అందేలా ప్రభుత్వం స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు.

ఉద్యోగులు, పెన్షనర్లు తమకు నచ్చిన ఆసుపత్రిలో వైద్యం చేయించుకునే స్వేచ్ఛ కల్పించాలని కోరారు. ఆపదలో ఉన్న సమయంలో తప్పనిసరిగా వెల్‌నెస్ సెంటర్‌కు వెళ్లాలనే నిబంధనపై ఉద్యోగులు, పెన్షనర్లలో తీవ్ర అసంతృప్తి నెలకొందన్నారు.

అదేవిధంగా ఉద్యోగులు, పెన్షనర్లందరినీ బలవంతంగా ఈ పథకంలో కొనసాగించకుండా, పథకంపై విశ్వాసం ఉన్నవారు కొనసాగేందుకు, ఇష్టం లేని వారు పథకం నుంచి బయటకు వెళ్లేందుకు కూడా అవకాశం కల్పించాలని యాదవ్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఉద్యోగుల చందాలతో నడిచే ఆరోగ్య పథకాన్ని ఆంక్షల పథకంగా మార్చకుండా, నిజమైన నగదు రహిత ఆరోగ్య భద్రతగా అమలు చేయాలని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుత ఉత్తర్వులను వెంటనే పునఃసమీక్షించి, ఉద్యోగులు--పెన్షనర్లకు పూర్తి స్థాయి వైద్య స్వేచ్ఛ కల్పించాలని డిమాండ్ చేశారు.

## మహిళను చంపి.. శరీర భాగాలతో బిర్యానీ!

చెన్నై, ఆగస్టు 23,(ఆరోగ్యజ్యోతి): ఈ నెల మొదట్లో చెన్నై నుంచి ఆగ్రాకు వెళ్లిన రైలులో ఓ సూట్‌కేసులో మహిళ శరీర భాగాలను గుర్తించిన కేసును పోలీసులు ఛేదించారు. దర్యాప్తులో ఈ కేసుకు సంబంధించి భయానక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇద్దరు అనుమానితులు చెన్నైలో వారు అద్దెకు తీసుకున్న ఇంట్లోనే మహిళను హత్య చేసి.. మృతదేహాన్ని ముక్కలుగా చేసి ఉంటారని ప్రాథమికంగా తేలింది. శుక్రవారం ఆ ఇంటి తలుపులు బద్దలు కొట్టి లోపలికి వెళ్లి చూడగా.. కొన్ని శరీర భాగాలు బిర్యానీ వండేందుకు ఉపయోగించే పెద్ద పాత్రలో ఉండడాన్ని చూసిన పోలీసులు అవాక్కయ్యారు. ఆ ఇల్లంతా రక్తపు మరకలు ఉండడాన్ని గుర్తించారు. ఆ వంట పాత్రను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మరిన్ని ఆధారాల కోసం ఆ ప్రాంతాన్ని పరిశీలిస్తున్నారు. శరీర భాగాలను పోస్టుమార్టం నిమిత్తం పంపించారు. ఇది మరణానికి గల కారణం, జరిగిన తీరుకు సంబంధించి మరిన్ని ఆధారాలు అందిస్తుందని భావిస్తున్నారు. ఇద్దరు అనుమానితులు ఓ పురుషుడు, మరో మహిళ ఆ ఎరుపు రంగు సూట్‌కేసును చెన్నై సెంట్రల్ రైల్వేస్టేషన్‌లోకి తీసుకువెళుతూ, ఆ తర్వాత ఆగ్రాకు వెళ్లే తమిళనాడు ఎక్స్‌పట?స్‌లో దానికి వదిలేయడాన్ని సీసీటీవీ ద్వారా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. తదుపరి దర్యాప్తులో వారిద్దరు అద్దెకు ఉంటున్న చెన్నై శివారులోని గుడువాంజేరి ప్రాంతంలోని ఇంటిని గుర్తించారు. ఈ నెల 6న చెన్నై నుంచి ఆగ్రా రైల్వేస్టేషన్‌కు వచ్చిన రైలు జనరల్ కంపార్ట్‌మెంట్‌లో ఓ అనుమానాస్పద ఎరుపు రంగు బ్యాగ్‌ను రైల్వే అధికారులు గుర్తించారు. సమాచారం అందుకున్న ఆగ్రా పోలీసులు బ్యాగ్‌ను తెరవగా.. అందులో కుళ్లిపోయిన స్థితిలో తల లేని మానవ శరీర భాగాలు కనిపించాయి. ఆ తర్వాత దీనిపై చేపట్టిన దర్యాప్తులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. చెన్నై రైల్వేస్టేషన్‌లో సూట్‌కేసును వదిలివెళ్లిన తర్వాత ఇద్దరు అనుమానితులు ఎక్కడకు వెళ్లారనే దానిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా రైల్వేస్టేషన్, సమీప ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. హత్యకు గురైన మహిళ ఒడిశాకు చెందిన హయ్యద్ నిషాగా, నిందిత జంటను అసోంకు చెందిన రాహుల్, ఒడిశాకు చెందిన భగవతిమాజీ పోలీసులు గుర్తించారు. అయితే మహిళ

## వైద్య కళాశాల పోస్టుల భర్తీ ప్రక్రియ

- సందీప్ కుమార్ ఝా పర్యవేక్షణలో ఎంపిక పరీక్ష - 25 అధ్యాపక పోస్టులకు నియామకాల చర్యలు - పారదర్శకంగా నిర్వహించిన ఎంపిక ప్రక్రియ

జనగామ, ఆగస్టు 24 ,(ఆరోగ్యజ్యోతి): జిల్లాలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టుల భర్తీ ప్రక్రియలో భాగంగా సోమవారం ఎంపిక పరీక్ష నిర్వహించారు. జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జరిగిన ఈ పరీక్షకు అర్హులైన అభ్యర్థులు హాజరయ్యారు.

ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ కోసం ఈ ప్రక్రియ చేపట్టారు. ప్రభుత్వ వైద్య కళాశాలలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ 6, అసోసియేట్ ప్రొఫెసర్ 12, అసిస్టెంట్ ప్రొఫెసర్ 7 పోస్టులు కలిపి మొత్తం 25 ఒప్పంద ప్రాతిపదిక పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానించారు. ఈ నియామకాల కోసం మొత్తం 13 దరఖాస్తులు అందగా, 10 మంది అభ్యర్థులు ఎంపిక పరీక్షకు హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఎంపిక ప్రక్రియను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.

నియామకాలు పూర్తిగా పారదర్శకంగా, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అభ్యర్థుల అర్హతలు, ప్రతిభ ఆధారంగానే ఎంపికలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో నాణ్యమైన వైద్య విద్య అందించాలంటే అధ్యాపకుల భర్తీ అత్యంత కీలకమని అధికారులు అభిప్రాయపడ్డారు. ఖాళీల భర్తీతో విద్యార్థులకు మెరుగైన బోధన అందడంతో పాటు వైద్య కళాశాల కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా కొనసాగనున్నాయని తెలిపారు.

వైద్య విద్యా రంగంలో మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు అవసరమైన అధ్యాపక సిబ్బంది నియామకంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

ఖాళీల భర్తీ ద్వారా విద్యార్థులకు ప్రయోజనం చేకూరడంతో పాటు వైద్య సేవల నాణ్యత కూడా మెరుగుపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. నాగమణి, జిల్లా ఉపాధి కల్పన అధికారి ఆర్. కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు. ఎంపిక ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేశారు.



నిజాన్ని నిర్భయంగా... ప్రజల ఆరోగ్యమే మా ధ్యేయం

# ఆరోగ్య జ్యోతి

AAROGYA JYOTHI
Health is Wealth

వైద్యం - ఆరోగ్యం | విజ్ఞానం - తెలుగు దినపత్రిక

YouTube యు ట్యూబ్ లో | ఆరోగ్య జ్యోతి ఈ పేపర్ లో | వెబ్‌సైట్ లో

www.arogyajyothi.com

## విలేకరులు కావలెను

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఆరోగ్య & వైద్య & సామాజిక రంగాలకు చెందిన ఖచ్చితమైన, నిజమైన వార్తల సేకరణ, నివేదికలు, వజ్రాల మండల నియోజకవర్గ స్థాయిలో విలేకరులు కావలెను.

### పని చేసే విధానాలు

1. ఆరోగ్య జ్యోతి PDF ఎడిషన్
2. ఆరోగ్య జ్యోతి ఈ-పేపర్
3. ఆరోగ్య జ్యోతి వెబ్‌సైట్
4. ఆరోగ్య జ్యోతి యూట్యూబ్ చానెల్

### అర్హతలు

- వైద్య, ఆరోగ్య, సామాజిక రంగాలపై ఆసక్తి కలిగి ఉండాలి.
- స్థానిక విషయాలు, ఆరోగ్య సమాచారం సేకరించే సామర్థ్యం.
- స్మార్ట్‌ఫోన్ / కెమెరా ఉపయోగించి వార్తలు తీయగలగాలి.
- తెలుగు భాషలో చదవడం, రాయడం, మాట్లాడడం రావాలి.
- నిబద్ధత, బాధ్యతగలవారు అయి ఉండాలి.

PRESS

జిల్లా బ్యూరోలు | స్టాఫ్ రిపోర్టర్లు | నియోజకవర్గ రిపోర్టర్లు | మండల రిపోర్టర్లు

ఆసక్తి ఉన్నవారు తమ పూర్తి వివరాలను వాట్సాప్ ద్వారా పంపించండి.

### బ్యూరో ఇంచార్జ్

జిల్లాలో ఆరోగ్య & వైద్య రంగానికి సంబంధించిన అన్ని విషయాలు, సమాచారాలు సమకూర్చాలి. సేకరించి పంపించాలి.

### జిల్లా స్టాఫ్ రిపోర్టర్

ఆరోగ్య రంగంలో తాజా వార్తలు, ఆసుపత్రులు, ఆరోగ్య శిబిరాలు, వైద్యుల సూచనలు, ప్రజల సమస్యలు, సేకరించి పంపాలి.

### నియోజకవర్గ రిపోర్టర్

తమ నియోజకవర్గంలో ఆరోగ్య సమాచారం, శిబిరాలు, కార్యక్రమాలు, సేకరించి నిరంతర అప్‌డేట్స్ ఇవ్వాలి.

### ముఖ్య గమనిక

న్యూస్ పేపర్ లో రిపోర్టర్ గా జాయిన్ అయ్యే వారికి నిబంధనలు వర్తిస్తాయి.

ఆరోగ్య జ్యోతి న్యూస్ పేపర్ తరపున ఎలాంటి అక్రిడేషన్ కార్డులు ఇవ్వబడవు.

### అవసరమైన డాక్యుమెంట్లు

ఫోటో | ఆధార్ కార్డు | పాన్ కార్డు | విద్యార్హత ధృవపత్రాలు | అర్హతాదు ఆయే పత్రాలు

ఈ నంబర్‌కు మీ వివరాలను WhatsApp చేయండి.

### వివరాలకు

9848025451
(Whatsapp Calls Only)

## తెలంగాణ జిల్లాలు & నియోజకవర్గాలు

**ఆదిలాబాద్**
1. ఆదిలాబాద్
2. బెల్లంపల్లి
3. ఆసిఫాబాద్
4. ఉట్నూర్
5. బోథ్

**కుమ్రంభీం ఆసిఫాబాద్**
1. కాగజ్‌నగర్
2. ఆసిఫాబాద్
3. చెన్నూరు
4. సిర్పూర్
5. కాగజ్‌పూర్

**నిర్మల్**
1. నిర్మల్
2. బాసర
3. ముధోల్
4. ఖానాపూర్

**మంచిర్యాల**
1. మంచిర్యాల
2. బెల్లంపల్లి
3. లక్షెట్టిపేట

**జగిత్యాల**
1. జగిత్యాల
2. ధర్మపురి
3. కోరుట్ల

**పెద్దపల్లి**
1. పెద్దపల్లి
2. మంథని
3. రామగుండం

**కరీంనగర్**
1. కరీంనగర్
2. చొప్పదండి
3. సదాశివనగర్
4. హుజురాబాద్

**రాజన్న సిరిసిల్ల**
1. సిరిసిల్ల
2. వేములవాడ

**నిజామాబాద్**
1. నిజామాబాద్ అర్బన్
2. నిజామాబాద్ రూరల్
3. ఆర్మూర్
4. ఆండ్రూర్
5. బోధన్

**కామారెడ్డి**
1. కామారెడ్డి
2. ఎల్లారెడ్డి
3. నిజాంసాగర్

**మెదక్**
1. మెదక్
2. సిద్దిపేట
3. సంగారెడ్డి
4. పటాన్ చెరు

**సంగారెడ్డి**
1. సంగారెడ్డి
2. జహీరాబాద్
3. పటాన్ చెరు
4. కోహీర్

**వికారాబాద్**
1. వికారాబాద్
2. తాండూర్
3. కొడంగల్
4. పరిగి
5. మల్కాజిగిరి

**మహబూబ్ నగర్**
1. మహబూబ్ నగర్
2. గద్వాల
3. జట్కల్
4. నాగర్‌కర్నూల్
5. కొల్లాపూర్

**నాగర్‌కర్నూల్**
1. నాగర్‌కర్నూల్
2. అచ్చంపేట
3. కొల్లాపూర్

**వనపర్తి**
1. వనపర్తి
2. మక్తల్
3. వెల్దండ
4. కొత్తకోట

**జోగులాంబ గద్వాల**
1. జోగులాంబ గద్వాల
2. ఆలంపూర్

**యాదాద్రి భువనగిరి**
1. భువనగిరి
2. ఆలేరు
3. యాదాద్రి

**సూర్యాపేట**
1. సూర్యాపేట
2. హుజూర్‌నగర్

**నల్లగొండ**
1. నల్లగొండ
2. దేవరకొండ
3. నియమపల్లి
4. మిర్యాలగూడ
5. హుజ్యార్

## ఆంధ్రప్రదేశ్ జిల్లాలు & నియోజకవర్గాలు

**శ్రీకాకుళం**
1. శ్రీకాకుళం
2. ఆముదాలవలస
3. ఇచ్ఛాపురం
4. టెక్కలి
5. పలాస

**విజయనగరం**
1. విజయనగరం
2. నెల్లిమర్ల
3. బొబ్బిలి
4. గజపతినగరం
5. చీపురుపల్లి

**విశాఖపట్నం**
1. విశాఖపట్నం ఈస్ట్
2. విశాఖపట్నం వెస్ట్
3. గాజువాక
4. భీమిలి
5. చోడవరం

**అనకాపల్లి**
1. అనకాపల్లి
2. నర్సీపట్నం
3. పాయకరావుపేట
4. రామచంద్రపురం
5. పెదబయలు

**కాకినాడ**
1. కాకినాడ రూరల్
2. కాకినాడ సిటీ
3. పిఠాపురం
4. మండపేట
5. తుని

**తూర్పు గోదావరి**
1. అమలాపురం
2. రాజమండ్రి సిటీ
3. రాజమండ్రి రూరల్
4. కొవ్వూరు
5. నిడదవోలు

**ఏలూరు**
1. ఏలూరు
2. తిరువూరు
3. కొవ్వూరు
4. జంగారెడ్డిగూడెం

**పశ్చిమ గోదావరి**
1. నరసాపురం
2. భీమవరం
3. ఉండి
4. పాలకొల్లు
5. తణుకు

**కృష్ణా**
1. మచిలీపట్నం
2. గుడివాడ
3. పెనమూరు
4. విజయవాడ సిటీ
5. విజయవాడ వెస్ట్

**గుంటూరు**
1. గుంటూరు వెస్ట్
2. గుంటూరు ఈస్ట్
3. మంగళగిరి
4. తెనాలి
5. ప్రత్తిపాడు

**బాపట్ల**
1. బాపట్ల
2. చీరాల
3. వేమూరు
4. అద్దంకి
5. సంతమాగులూరు

**ప్రకాశం**
1. ఒంగోలు
2. పొదిలి
3. కనిగిరి
4. దర్శి
5. చిలకలూరిపేట

**నెల్లూరు**
1. నెల్లూరు రూరల్
2. నెల్లూరు సిటీ
3. కావలి
4. ఉదయగిరి
5. వెంకటగిరి

**తిరుపతి**
1. తిరుపతి
2. శ్రీకాళహస్తి
3. పీలేరు
4. సూళ్లూరుపేట
5. పుంగనూరు

**చిత్తూరు**
1. చిత్తూరు
2. పలమనేరు
3. పూతలపట్టు
4. తిరుపతి
5. మదనపల్లి

**కడప**
1. ప్రొద్దుటూరు
2. కమలాపురం
3. రాజంపేట
4. మైదుకూరు
5. జమ్మలమడుగు

**అనంతపురం**
1. అనంతపురం అర్బన్
2. అనంతపురం రూరల్
3. హిందూపురం
4. రాయదుర్గం
5. గుంతకల్

**శ్రీ సత్యసాయి**
1. పుట్టపర్తి
2. ధర్మవరం
3. పెనుకొండ
4. మడకశిర
5. హిందూపురం

**అల్లూరి సీతారామరాజు**
1. అల్లూరి సీతారామరాజు
2. రంపచోడవరం

**వైఎస్సార్ కడప**
1. జమ్మలమడుగు
2. ప్రొద్దుటూరు

ప్రజల ఆరోగ్యం - మా లక్ష్యం | నిజమైన వార్త - మా ధర్మం | ఆరోగ్య జ్యోతి - ప్రజల పక్షపాతీ

Printed and Published by Kadam Naresh Kumar , Publications on of Sri Akshara Door No 4-104 Ramnagar Word No-11, Adilabad, Dist ADILABAD -504001 Telangana. Editor: by Kadam Naresh Kumar Door No 4-104 Ramnagar Word No-11, Adilabad, Dist ADILABAD -504001 Telangana.RNI No -